


(ముందుగా విఘ్నేశ్వర పూజ; సరస్వతీ పూజ చెయ్యాలి)

## విఘ్నేశ్వర పూజ

### ఆపస్తమ్భీయ పఞ్చదశ కర్మానుక్రమణికాయాం విఘ్నేశ్వర పూజా

శ్రీ గురుభ్యోన్నమః – హరిఃఓం



ధృవస్తే రాజావరుణో ధృవస్దేవో బృహస్పతిః। ధృవన్త ఇన్ద్రశ్చాగ్నిశ్చరాష్ట్రం ధారయాతాం ధ్రువమ్ ॥

దేవీం వాచ మజనయన్తదేవాస్తాం విశ్వరూపాః పశవోదన్తి । సానోమన్ద్రేష మూర్జమ్దుహానా ధేనుర్వాగస్మాను పసుష్టుతైతు॥

అయం ముహూర్ తస్సుముహూ ర్తోఽస్తు॥

స్లో: యశ్శివో నామరూపాభ్యామ్ యాదేవీ సర్వమన్గళా । తయోస్సంస్మరణాత్ పుంసామ్ సర్వతో జయమంగళమ్। శుక్లాంబరధరమ్ విష్ణుమ్ శశివర్ణం చతుర్భుజం ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే తదేవలగ్నం

సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ। విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేఽంఘ్రియుగమ్ స్మరామి । యత్రయోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః। తత్రశ్రీవిజయో భూతిర్ధ్రువానీతిర్ మతిర్మమః। సర్వదా సర్వకార్యేషు నాస్తితేషామ్ మమఙ్గళం । యేషామ్ హృదిస్తో భగవాన్ మఙ్గలాయతనం హరిః। లాభస్తేషామ్ జయస్తేషామ్ కుతస్తేషామ్ పరాభవాః । యేషామిన్దీవరశ్యామో హృదయస్తో జనార్ధనః । ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం । లోకాభిరామం శ్రీరామం భూయో భూయో  నమామ్యహం । సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్ధ సాధకే ।  శరణ్యే త్ర్యయంబకే దేవి నారాయణి నమోస్తుతే ॥

శ్రీ లక్ష్మీనారాయణాభ్యం నమహః,  శ్రీ ఉమామహేశ్వరాభ్యాం నమః , శ్రీ వాణీ శ్రీ హిరణ్యగర్భాభ్యాంనమః , శ్రీ శచీ పురన్దరాభ్యంనమః , శ్రీ అరుంధతీ శ్రీ వశిష్టాభ్యాం నమః, శ్రీ సీతారామాభ్యోం నమః, మాతా పితృభ్యోం నమః ,ౢ ఇష్టదేవతాభ్యోం నమః కులదేవతాభ్యోం నమః, వాస్తుదేవతాభ్యోం నమః, గ్రామదేవతాభ్యోం నమః, సర్వేభ్యోమాహాజనేభ్యోం నమః , సర్వేభ్యోబ్రాహ్మణేభ్యోం నమః

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపినా యఃస్మరేత్ పుండరీకాక్షమ్ సబాహ్యాభ్యంతరశ్శుచిః ॥

ఆచమ్య: ఓం కేశవాయ స్వాహాః, ఓం నారాయణాయ స్వాహాః, ఓం మాధవాయ స్వాహాః గోవిందాయ నమః, విష్ణవే నమః, మధుసూదనాయ నమః,

త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః, హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయ నమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీ కృష్ణాయ నమః, శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః

భూతోచ్చాటన : ఉత్తిష్టంతు భూతపిశాచాః ఏతే భూమి భారకాః ఏతాషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే॥

ప్రాణాయామం: ఓం భూః, ఓం భువః, ఓగ్ సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ సత్యం, ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్। । ఓమాపోజ్యోతీరసోమృతం బ్రహ్మభూర్భువస్సువరోమ్॥

సంకల్పం: మమ ఉపాత్త సమస్థ దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థమ్ శుభే శోభనే ముహూర్తే శ్రీ మహా విష్ణోరాజ్ఞేయ, ప్రవర్తమానస్య, అద్య బ్రహ్మణః, ద్వితీయ పరార్థే, స్వేతవరాహకల్పే, వైవస్వతమన్వన్తరే, కలియుగే, ప్రధమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే , మేరోర్ దక్షిణ దిగ్భాగే శ్రీ శైలస్య ఈశాన్య దిసే, కృష్ణా గోదావరీ పుణ్యా నదీ ప్రాక్ తీరే, గంగా కావేర్యో మధ్య ప్రదేశే, (మమ స్వగృహే) శ్రీ కామక్షీ సమేత ఏకమ్రేశ్వర స్వామి దేవతా సన్నిధానే, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాన్ద్ర మానేన ప్రభవాది షష్టి సంవత్సర మధ్యాణాం .... ...సంవత్సరే , ఉత్తరాయణే/దక్షినాయనే _____ రుతౌ ,

_____ మాసే, శుక్ల / కృష్ణ పక్షే, ____ శుభ తిధౌ , వాసరః వాసరస్తు ____వాసరే ____ శుభ నక్షత్రే, .....శుభ యోగే, ....శుభ కరణే, ఏవంగుణవిషేషణ విశిష్టాయామ్ శుభ తిధౌ..... అస్య దేవ దేవశ్య, నిర్గుణ, నిరంజన, నిర్వికల్ప, నిరామయ, నిరాఖ్యత పఞ్చాబుషేయ ప్రవరాన్విత, పరమశివ గోత్రోద్భవశ్య, శ్రీ కామక్షీ సమేత ఏకమ్రేశ్వర స్వామి దేవతా అనుగ్రహతా ప్రీత్యర్థం.......శ్రీమాన్ శ్రీమతః____ గోత్రోద్భవస్య, ___నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య సకుటుంబస్య సపరివారసమేతస్య, సర్వ భక్తానామ్ సః కుటుంబాణామ్ ........ క్షేమ, స్థైర్య, విజయ, అభయ, ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్యర్థమ్ , దర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్ధ సిద్యర్థమ్ సకల విద్యాపారంగత్వార్థం శ్రీ సరస్వతీ దేవతా ముద్దిశ్య శ్రీ సరస్వతీ దేవతా ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావఛ్ఛక్తి ధ్యానావాహనాది షోడోశపచార పూజా సమయే అదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థమ్ కరిష్యే ప్రధమమ్ శ్రీ మహాగణపతి పూజామ్ కరిష్యే ॥

**కలశారాధన:** తదంజ్గ కలశారాధనం కరిష్యే । కలశం గంధ పుష్పాక్షతైర్ అభ్యర్చ్య। కలశే ఉదకం పూరయిత్వా। కలశ్యస్యోపరి హస్తాం నిధాయ।

శ్లో: కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రః సమాశ్రితః । మూలే తత్రస్థితో బ్రహ్మా మధ్యే మాతృగణాః స్థితాః । కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా । ఋగ్వేదోథయజుర్వేద స్సామవేదో హ్యాథర్వణః । అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః ॥

ఆకలశేషు ధావతి పవిత్రే పరిషిచ్యతే। ఉక్థైర్యజ్ఞేషువర్ధతే॥

అపోవా ఇదగ్మ్ సర్వం విశ్వాభూతాన్యాపః। ప్రాణవా ఆపః
పశవాఅపోన్నమాపోమృత మాస్సమ్రాడాపోవిరాడాపస్స్వరాపశ్ఛన్దాగ్స్యాపో
జ్యోతీగ్ష్యాపో యజూగ్ష్యాప స్సత్యమాపస్సర్వాదేవాతా ఆపో
భూర్భువస్సువరాప ఓం॥

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి। నర్మదే సిన్ధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు॥ కావేరీ తుంగభద్రాచ కృష్ణవేణీచ గౌతమీ । భాగీరధీచ విఖ్యాత పఞ్చగంగా ప్రకీర్తతా।

అయాన్తు – శ్రీ మహా గణపతి పూజార్ధమ్ – మమ దురితక్షయ కారకాః కలశోదకేన పూజాద్రవ్యాణి సంప్రోక్ష్యః – దేవాత్మానాంచ సంప్రోక్ష్యః – తదంగ ప్రాణ ప్రతిష్టాపనం కరిష్యే
ఓం అసునీతేపునరస్మాసుచక్షుః పునఃప్రాణమిహనోదేహి భోగమ్।
జ్యోక్పశ్యేమసూర్యముచ్చరన్తమనుమతే । మృళయానస్స్వస్తి।

అమృతంవైప్రాణాఅమృతమాపః । ప్రాణానేపయథాస్థానాముపహ్వయతే ॥

శ్రీ మహాగణాధిపతయేనమః – స్థిరోభవ– వరదోభవ –సుముఖోభవ – సుప్రసన్నోభవ – స్థిరాసనంకురుః॥

అభీప్సితార్థ సిద్ధ్యర్థమ్ పూజితో యస్సురైరపి । సర్వవిఘ్నచ్ఛిదే తస్మై శ్రీ మహాగణాధిపతయేనమః

ఓమ్– గణానాం త్వాగణపతిగ్ం హవామహే । కవిఙ్కవీనాముపమ శ్రవస్తమమ్। జ్యేష్ఠరాజం । బ్రహ్మణామ్ బ్రహ్మణస్పత ఆనశ్శృణ్వన్నూతి భిస్సీదసాదనమ్॥ అస్మిన్బింబే భూర్భువస్సువః – శ్రీ మహాగణాధిపతయేనమః ఆవాహయామి॥

శ్రీ మహాగణాధిపతయేనమః – ధ్యాయామి ధ్యానం సమర్పయామి॥

అవాహయామి – సువర్ణ రత్నఖచిత సింహాసనమ్ సమర్పయామి॥

పాదయోః – పాద్యం సమర్పయామి ॥

హస్తయోః – అర్ఘ్యం సమర్పయామి॥

ముఖే – అచమనీయం సమర్పయామి॥

స్నానమ్: ఆపోహిష్ఠామయోభువస్తాన ఊర్జే దధాతనా। మహేరణాయచక్షసే । యోవశ్శివతమోరసస్తస్యభాజయతే హనః। ఉశతీరివ మాతరః। తస్మా ఆరఙ్గమామ వోయస్యక్షయాయజిన్వధ । ఆపోజనయథాచనః॥– శ్రీ మహాగణాధిపతయేనమః – శుద్ధోదక స్నానం సమర్పయామి॥ స్నానానంతరం ఆచమనీయం సమర్పయామి॥

వస్త్రం: అభివస్త్రా సువసనాన్య ర్షాభి ధేనూస్సుదుఘాః పూయమానః । అభిచంద్రాభర్తవేనో హిరణ్యాభ్యశ్వాన్రథినో దేవసోమ । శ్రీ

మహాగణాధిపతయేనమః వస్త్రయుగ్మం సమర్పయామి ॥

వస్త్రయుగ్మధారణాన్తరం శుద్ధాఅచమనీయం సమర్పయామి॥

**యజ్ఞోపవీతం :** యజ్ఞోపవీతంపరమంపవిత్రం ప్రజాపతేర్యత్సహజంపురస్తాత్ । ఆయుష్యమగ్రియం ప్రతిముఞ్చశుభ్రంయజ్ఞోపవీతం బలమస్తుతేజః ॥ శ్రీ మహాగణాధిపతయేనమః యజ్ఞోపవీతం సమర్పయామి॥

యజ్ఞోపవీతధారణాన్తరం శుద్ధాఅచమనీయం సమర్పయామి॥

**గంధం:** గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్। ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయేశ్రియమ్। శ్రీ మహాగణాధిపతయేనమః –శ్రీ గంధం సమర్పయామి॥

**అక్షతాన్:** ఆయనేతేపరాయణే దూర్వారోహన్తుపుష్పిణీః । హ్రాదాశ్చ పుండరీకాణి సముద్రస్యగృహా ఇమే॥ శ్రీ మహాగణాధిపతయేనమః – గన్ధస్యోపరి అలఙ్కరణార్థమ్ హరిద్రాక్షాతాన్ సమర్పయామి ॥

## పుష్పైః పూజయామి ।

ఓం సుముఖాయ నమః । ఓం ఏకదంతాయ నమః

ఓం కపిలాయనమః । ఓం గజకర్ణికాయ నమః

ఓం లంబోదరాయనమః । ఓం వికటాయ నమః

ఓం విఘ్నరాజాయ నమః । ఓం గణాధిపాయనమః

ఓం ధూమకేతవే నమః । ఓం గణాధ్యక్షాయ నమః

ఓం ఫాలచంద్రాయ నమః । ఓం గజాననాయ నమః
ఓం వక్రతుండాయ నమః । ఓం శూర్పకర్ణాయ నమః
ఓం హేరంబాయ నమః । ఓం స్కన్దపూర్వజాయ నమః ఓం
మహాగణాధిపతయేనమః నానావిధ పరిమళ పత్ర పుష్పాక్షత షోడశనామ
పూజాం సమర్పయామి ॥

ధూపం: వనస్పత్యుద్భవైర్దివ్యైర్నానాగంధైస్సుసంయుతః ఆఘ్రేయః
స్సర్వదేవానాం ధూపోఽయం ప్రతి గృహ్యతాం ।
శ్రీ మహాగణాధిపతయేనమః ధూపమాఘ్రాపయామి ।

దీపం: సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినాయోజితం ప్రియం ।
గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహః ।
భక్త్యాదీపం ప్రయఛ్ఛామి దేవాయ పరమాత్మనే ।
త్రాహిమాంనరకాద్ఘోరా ద్దివ్యజ్యోతిర్నమోస్తుతే ।
శ్రీ మహాగణాధిపతయేనమః దీపం సమర్పయామి ॥

ధూప దీపానంతరం ఆచమనీయం సమర్పయామి

నైవేద్యం: ఓం భూర్భువస్సువః । తథ్సవితుర్వరేణ్యం । భర్గో దేవస్య ధీమహి।
ధియోయోనః ప్రచోదయాత్। సత్యంత్వర్తేన పరిషిఞ్చామి । అమృతమస్తు ।
అమృతోపస్తరణమసి ॥ శ్రీ మహాగణాధిపతయే నమః – *యధాభాగం*
*గుడోపహార నైవేద్యం సమర్పయామి*

ఓం ప్రాణాయస్వాహాః ఓం అపానాయస్వాహాః। ఓం వ్యానాయస్వాహాః । ఓం ఉదానాయస్వాహాః । ఓం సమానాయస్వాహాః। మధ్యే మధ్యే పానీయం సమర్పయామి। అమృతాపి ధానమసి। ఉత్తరాపోశనం సమర్పయామి। హస్తౌ ప్రక్షాళయామి। పాదౌ ప్రక్షాళయామి। శుద్ధాచమనీయం సమర్పయామి ।

తాంబూలం: పూగీఫలైస్సకర్పూరైర్నాగవల్లీదళైర్యుతం। ముక్తాచూర్ణసమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం। శ్రీ మహాగణాధిపతయేనమః తాంబూలం సమర్పయామి। తాంబూల చర్వాణనన్తరమ్ ఆచమనీయం సమర్పయామి ॥

నీరాజనం:ఉత్తర నీరాజనం దర్శయామి – నీరాజనానన్తరమ్ ఆచమనీయం సమర్పయామి॥

మంత్రపుష్పం: సుముఖశ్చైక దన్తశ్చ కపిలో గజకర్ణకః। లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః। ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః। వక్రతుండశూర్పకర్ణో హేరంబస్కందపూర్వజః షోడశైతాని నామానియః పఠేచ్ఛృణుయాదపి విద్యారంభే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా। సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే।

శ్రీ మహాగణాధిపతయేనమః సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి ॥

ప్రదక్షిణం: యానికానిచ పాపాని జన్మాన్తరకృతానిచ । తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే । పాపోఽహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః । త్రాహిమాం కృపయాదేవ శరణాగతవత్సల । అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ । తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష గణాధిప । శ్రీ మహాగణాధిపతయేనమః భావనాయః ఆత్మప్రదిక్షిణ సమర్పయామి॥

ఛత్ర చామరాది సమస్త రాజోపచారాన్సమర్పయామి ।

ఓం వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ । నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ॥ ఇతి ప్రార్థనాం సమర్పయామి॥

యస్యస్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు । న్యూనం సంపూర్ణతాం యాతిసద్యోవందే గణాధిపం । మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప । యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥ అనయా ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజయా భగవాన్సర్వాత్మకః । శ్రీ మహాగణాధిపతి స్సుప్రీతోస్సుప్రసన్నో వరదో భవంతు ।

ఉత్తరే శుభకర్మణ్య విఘ్నమస్త్వితి భవన్తోబ్రువన్తు । ఉత్తరే శుభకర్మణ్య విఘ్నమస్తు ।

శ్రీ మహాగణాధిపతి ప్రసాదమ్ శిరసాగృహ్ణామి॥

శతమానమ్భవతి శతాయుః పురుషశ్శతేన్ద్రియ ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి।

యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్। తేహనాకం మహిమానఃసచన్తే యత్రపూర్వేసాధ్యాస్సన్తిదేవాః ॥ ఓం శ్రీ మహాగణాధిపతిం యథాస్తానం ప్రవేశయామి ।

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతున్డాయ ధీమహి । తన్నోదన్తిః ప్రచోదయాత్
సహస్రపరమాదేవీ శతమూలా శతాఙ్కురా। సర్వగ్ం హరతు
పాపందూర్వాదుస్వప్న నాశనీ ॥ *శోభనార్థం క్షేమాయ పునరాగమనాయచ ।*

శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసా గృహ్ణామి ॥

# సరస్వతీ పూజ

## శ్రీ సరస్వతీ పూజ

శరన్నవరాత్రులలో, మహానవమి నాడు శ్రీ సరస్వతీ పూజ చేసుకుంటాము. శ్రీ మహాసరస్వతి పరమశివుని సోదరి. పార్వతీదేవి విష్ణుమూర్తి సోదరి. వేదములలో స్ఫటికమువలె స్వచ్ఛమైన పరమేశ్వరుని ఆకృతి, జటాజూటము, చన్ద్రరేఖ, త్రినేత్రముల ప్రసక్తియున్నది. ఆ భగవంతుని జ్ఞానప్రదమగు రూపమే శ్రీ దక్షిణామూర్తి. ఆ మూర్తి చేతిలోని పుస్తక ప్రసక్తి కూడ వేదములలో ఉన్నది. ఆ సదాశివుడు సమస్త విద్యలకు (విజ్ఞానములకు) ఈశానుడు (ప్రభువు) అని వేదము స్తుతించుచున్నది. ఈ లక్షణములన్నియు శ్రీ సరస్వతీదేవికి కూడ అన్వయిస్తాయి. పుస్తకము, స్ఫటికమాల, శ్వేతవర్ణము, జటాజూటము, చన్ద్రరేఖ, త్రినేత్రములు, జ్ఞానప్రదానము ఇవన్నీ పరమేశ్వరునికి, సరస్వతీదేవికి సమాన లక్షణములే. కోరికలు మనసుని క్షోభింపజేసి, జ్ఞానాన్ని ప్రతిబంధిస్తాయి. తృతీయనేత్రము కోరికలని (కామాన్ని) దహించి వేసి జ్ఞాన ప్రాప్తికి సహాయమౌతుంది. సూర్యుడు చాలా కాంతిమంతుడే గాని, ఆ కాంతి వేడి, తాపాన్ని కలిగిస్తుంది. చన్ద్రరేఖ వెన్నెలని (వెలుగుని), దానితో పాటు ఆహ్లాదకరమైన చల్లతనాన్ని కూడ అందిస్తుంది. చన్ద్రకళల అభివృద్ధి జ్ఞానాభివృద్ధిని సూచిస్తుంది. స్ఫటికము స్వచ్ఛతని, దోషరాహిత్యాన్ని సూచిస్తుంది.

ఈ లక్షణాలన్నీ సకల విద్యలకీ ఈశానుడు (ప్రభువు) అయిన పరమేశ్వరునికి, మరియు సకల విద్యాస్వరూపిణి అయిన సరస్వతీదేవికి కూడా సమానముగనే అన్వయిస్తాయి. నిర్దుష్టము, నిర్మలము అయిన జ్ఞానాన్ని ప్రసాదించే శ్రీ సరస్వతీదేవికి **శారద** అని మరియొక పేరున్నది. ఉత్తర భారతదేశమున భారతమాత



ఋగ్వేదంలోనూ, దేవీ భాగవతంలోనూ, బ్రహ్మ వైవర్త పురాణంలోనూ , పద్మ పురాణంలోనూ సరస్వతి గురించి వివిధ గాథలున్నాయి. సరస్వతి ఆద్యంత రహిత శక్తి స్వరూపిణి అని వివిధ స్తోత్రాలలో స్తుతిస్తారు

పరాశక్తి తొలిగా ధరించిన ఐదు రూపాల్లో సరస్వతి మాత ఒకరు. ఆ మాత కేవలం చదువులనే కాదు సర్వశక్తి సామర్థ్యాలను తన భక్తులకు ప్రసాదిస్తుందని దేవీ భాగవతం భాగవతం నవమ స్కంధం ఐదో అధ్యాయం వివరిస్తోంది.

జ్ఞాన ప్రదాతగా సరస్వతి – కొన్ని గాథలు:

పూర్వం ఓసారి సనత్కుమారుడు బ్రహ్మ దగ్గరకు వెళ్ళి జ్ఞానాన్ని గురించి చెప్పమన్నాడు. శ్రీకృష్ణ పరమాత్మ సూచన మేరకు బ్రహ్మ సరస్వతిని స్తుతించి బ్రహ్మజ్ఞానాన్ని పొందాడు. ఆ తర్వాత ఆయన బ్రహ్మజ్ఞాన సిద్ధాంతం చేసి సనత్కుమారుడికి చెప్పాడు.

అలాగే పూర్వం భూదేవి అనంతుడిని తనకు జ్ఞానాన్ని ఉపదేశించమంది. అనంతుడు కశ్యపుడి ఆజ్ఞతో పలుకుల తల్లిని స్తుతించాడు. ఆ తర్వాతనే అనంతుడు నిర్మలమైన జ్ఞానాన్ని సిద్ధాంతీకరించి భూమాతకు చెప్పగలిగాడు.

పూర్వం వ్యాస భగవానుడు పురాణ సూత్రాల గురించి వాల్మీకిని అడిగాడు. వాల్మీకి జగదాంబను స్మరించాడు. అలా ఆయన సరస్వతి దయను పొంది పురాణసూత్ర జ్ఞానాన్ని పొందాడు. వ్యాసుడు కూడా నూరేళ్ళపాటు పుష్కర తీర్థంలో సరస్వతిని గురించి తపస్సు చేసి వరాన్ని పొంది సత్కవీంద్రుడయ్యాడు. ఆ తర్వాతే ఆయన వేద విభాగాన్ని, పురాణ రచనను చేశాడు.

ఓసారి ఇంద్రుడు తనకు తత్వజ్ఞానాన్ని ఉపదేశించమని శివుడిని అడిగాడు. శివుడు దివ్యవాణిని తలచుకొని ఆ శక్తి ప్రభావంతో ఇంద్రుడికి జ్ఞానోపదేశం చేశాడు. ఆ ఇంద్రుడే బృహస్పతి దగ్గరకు వెళ్ళి శబ్ద శాస్త్రాన్ని చెప్పమన్నాడు. అప్పుడు బృహస్పతి వెంటనే పుష్కర క్షేత్రానికి వెళ్ళి వేయి దివ్య సంవత్సరాల పాటు సరస్వతిని ధ్యానించి శబ్దశాస్త్రం పొందాడు.
పొరపాటున గురువు ఆగ్రహానికి గురై ఓసారి తాను చదువుకున్న చదువునంతా కోల్పోయాడు యాజ్ఞవల్క్య మహర్షి మహర్షి. అప్పుడాయన శోకార్తుడై

పుణ్యప్రథమైన సూర్యస్థానానికి వెళ్ళి సూర్యుడిని గురించి తపస్సు చేశాడు. సూర్యుడు ప్రత్యక్షమై ఆ మహర్షి భక్తికి మెచ్చి వేదవేదాంగాలను చదివించాడు. అయితే యాజ్ఞవల్క్యుడికి జ్ఞాపక శక్తి లేక పోవటానికి గమనించిన సూర్య భగవానుడు సరస్వతీ స్తోత్రాన్ని భక్తితో నిరంతరం పఠించమని చెప్పాడు. యాజ్ఞవల్క్య మహర్షి సూర్య భగవానుడు చెప్పినట్టు భక్తితో సరస్వతీ స్తుతి విడవకుండా చేశాడు. ఆ స్తుతిలో తాను గురుశాపం వల్ల విద్యాహీనుడుగా అయినట్లు, జ్ఞాపక శక్తి కోల్పోయినట్లు చెప్పాడు. తన మీద దయచూపి జ్ఞాన, జ్ఞాపక శక్తులను ప్రసాదించమని, విద్యను చక్కగా శిష్యులకు బోధించే శక్తిని, గ్రంథ రచనా శక్తి, ప్రతిభ గల శిష్యులను తనకు ప్రసాదించమన్నాడు. సత్సభలలో మంచి విచారణ శక్తిని, సత్య స్వరూపిణి, వ్యాఖ్యాన రూపిణి అయిన సరస్వతిని పదేపదే స్తుతించటంతో ఆ మాత యాజ్ఞవల్క్య మహర్షిని మళ్ళీ సంపూర్ణ జ్ఞానవంతుడిగా, సుకవిగా వెలుగొందమని ఆశీర్వదించింది. ఈ సరస్వతి స్తుతి అంతా దేవీ భాగవతంలో ఉంది



వాక్, బుద్ధి, వివేకం, విద్య, కళలు, విజ్ఞానం – వీటన్నింటికీ అధిదేవతగా సరస్వతిని పూజిస్తారు. ఈ అమ్మవారు అధికంగా హంసవాహినిగా, వీణాపాణిగా, పుస్తకం మాలా ధారిణిగా చిత్రింపబడుతుంది. సరస్వతి వర్ణనలలో తెలుపు రంగుకు చెందిన వస్తువుల ప్రాముఖ్యం అధికం. "శారద నీరదేందు ఘనసార పటీర మరాళ మల్లికా హార తుషార ఫేన రజతాచల కాశఫణీశ కుంద మందార సుధా పయోధి సిత తామర సారస వాహినీ శుభాకారత నొప్పు" అని బమ్మెర పోతన పోతన తన సరస్వతీ స్తుతిలో తెల్ల వస్తువుల పెద్ద జాబితానే ఉటకించాడు. సరస్వతీ దేవి ధరించే వీణ పేరు"కచ్ఛపి".

## ధ్యానస్తుతి

పుస్తకేతు యతో దేవిక్రీడతే పరమార్థత:
తత్ర తత్ర ప్రకుర్వీత ధ్యాన మావాహనాదికమ్
ధ్యానమేవం ప్రకుర్వీత సాధవో విజతేంద్రియ:
ప్రణవాసన మారుఢాం తదర్థత్వేననిశ్చితాం
అంకుశం చాక్ష సూత్రంచ పాశం వీణాం చ ధారిణీం
ముక్తాహార సమాయుక్తాం మోదరూపాం మనోహరామ్
కృతేన దర్పణాభ్యేన వస్త్రేణోపరిభూషితాం:
సుస్తనీం వేదవేద్యాం చన్ద్రార్థ కృతశేఖరామ్॥
జటాకలాపసంయుక్తాం పూర్ణచంద్రనిభాననాం
త్రిలోచనాం మహాదేవీం స్వర్ణనూపురధారిణీమ్
కటకైస్వర్ణ రత్నాఢ్యైర్ముక్తాం వలయ భూషితాం
కంబుకంఠీం సుతామ్రోష్ఠీం, సర్వాభరణభూషితామ్
కేయూరై ర్మేఖలాద్యైశ్చ ద్యోతయంతీం జగత్రయం
శబ్దబ్రహ్మాత్మికాం దేవీం ధ్యానకర్మ సమాహిత:
ఓం సరస్వత్యైమాత్రేనమ: - ధ్యాయామి

## ఆవాహనం

శ్లో॥ అత్రాగచ్ఛ జగద్వంద్యే సర్వలోకైక పూజితే
మయాకృతామిమాం పూజాంగృహాణ జగదీశ్వరి
ఓం సరస్వత్యైమాత్రేనమ: - ఆవాహయామి

# ఆసనం

శ్లో॥ అనేక రత్న సంయుక్తం సువర్ణేన విరాజితం
ముక్తామణ్యం కితం చారుచాసనంతే దదామ్యహం
ఓం సరస్వత్యైమాత్రేనమః - ఆసనం సమర్పయామి

# పాద్యం

శ్లో॥ గంధపుష్పాక్షతై స్సార్థంశుద్ధతోయేన సంయుతం
శుద్ధ స్ఫటిక తుల్యాంగి పాద్యంతే ప్రతిగృహ్యతామ్
ఓం సరస్వత్యైమాత్రే నమః - పాద్యం సమర్పయామి

# అర్ఘ్యం

శ్లో॥ భక్తాభీష్టప్రదేదేవి దేవి దేవ దేవాదివందితే
ధాతృప్రియే జగద్ధాత్రిదదామ్యర్ఘ్యం గృహాణమ్‌తం
ఓం సరస్వత్యైమాత్రే నమః - అర్ఘ్యం సమర్పయామి

# ఆచమనీయం

శ్లో॥ పూర్ణచంద్రసమానాభే కోటిసూర్యసమప్రభే
భక్త్యా సమర్పితం వాణి గృహాణాచమనీయకమ్॥
ఓం సరస్వత్యైమాత్రే నమః - ఆచమనీయం సమర్పయామి

# మధుపర్కం

శ్లో॥ కమల భువనజాతే కోటి సూర్యప్రకాశే
విశదశుచివిలాసే కోమలాకారయుక్తే
దధిమధుఘృతయుక్తం క్షీరరంభాఫలాఢ్యం
సురచిర మధుపర్కం గృహ్యతాం దేవ వంద్యే
ఓం సరస్వత్యైమాత్రే నమః - మధుపర్కం సమర్పయామి

# పంచామృతం

శ్లో॥ దధిక్షీరఘృతోపేతం శర్కరామధుసంయుతం
పంచామృతస్నానమిదం స్వీకురుష్వ మహేశ్వరి ॥
ఓం సరస్వత్యైమాత్రే నమః - పంచామృతం సమర్పయామి

## శుద్ధోదకస్నానం

శ్లో॥ శుద్ధోదకేన సుస్నానం కర్తవ్యం విధిపూర్వకం

సువర్ణకలశాన్వీతైర్నా నాగంధ సువాసితై: ॥

ఓం సరస్వత్యైమాత్రే నమః - శుద్ధోదక స్నానం సమర్పయామి

## వస్త్రయుగ్మం

శ్లో॥ శుక్ల వస్త్ర ద్వయం దేవి కోమలం కుటిలాలకే

మయిప్రీత్యా త్వయా వాణి బ్రహ్మాణి ప్రతిగృహ్యతామ్

ఓం సరస్వత్యైమాత్రే నమః - వస్త్రయుగ్మం సమర్పయామి

## యజ్ఞోపవీతం

శ్లో॥ శబ్ద బ్రహ్మాత్మికే దేవి శబ్ద శాస్త్ర కృతాలయే

బ్రహ్మ సూత్రం గృహాణ త్వం బ్రహ్మశక్రాది పూజితే

ఓం సరస్వత్యైమాత్రే నమః - యజ్ఞోపవీతం సమర్పయామి

## ఆభరణములు

శ్లో॥ కటకమకుటహారైర్నూపురై రంగదాద్యై

ర్వివిధసుమణియుక్తైర్మేఖలారత్నహారై:

కమలదళవిలాసే కామదే సంగృహీష్వ

ప్రకటితకరుణార్ద్రే భూరి తే భూషణాని

ఓం సరస్వత్యైమాత్రే నమః - ఆభరణాని సమర్పయామి

## గంధం

శ్లో॥ చందనాగరుకస్తూరీ కర్పూరాద్యైశ్చ సంయుతం

గంధం గృహాణవరదే విధిపత్ని నమోస్తుతే॥

ఓం సరస్వత్యైమాత్రే నమః - గంధం సమర్పయామి

## అక్షతలు

శ్లో॥ అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలి తండుల నిర్మితాన్

గృహాణ వరదేదేవి బ్రహ్మశక్తి శుభాక్షతాన్

ఓం సరస్వత్యైమాత్రే నమః - అక్షతాన్ సమర్పయామి

## పుష్పములు

శ్లో॥ నంద్యావర్తాది పుష్పైశ్చ మల్లికాభిర్మనోహరై:
కరవీరసుమైరమ్యైర్వకుళై కేతకైశ్శుభై:
పున్నాగైర్జాతికుసుమైర్మందారైశ్చ సుశోభితై:
నీలోత్పలై: శుభైశ్చాన్యై స్తత్కాల తరుసంభవై:
కల్పితాని చ మాల్యాని గృహాణా మరవందితే
ఓం సరస్వత్యై మాత్రేనమః పుష్పై: పూజయామి

## అథాంగపూజ

| | |
|---|---|
| ఓం బ్రహ్మాణ్యై నమః | పాదౌ పూజయామి |
| ఓం బ్రహ్మణ్యమూర్తయే నమః | గుల్ఫౌ పూజయామి |
| ఓం జగత్స్వరూపిణ్యై నమః | జంఘే పూజయామి |
| ఓం జగదాద్యై నమః | జానునీ పూజయామి |
| ఓం చారువిలాసిన్యై నమః | ఊరూ పూజయామి |
| ఓం కమలభూమ్యై నమః | కటిం పూజయామి |
| ఓం జన్మహీనాయై నమః | జఘనం పూజయామి |
| ఓం గంభీరనాభయే నమః | నాభిం పూజయామి |
| ఓం హరిపూజ్యాయై నమః | ఉదరం పూజయామి |
| ఓం లోకమాత్రే నమః | స్తనౌ పూజయామి |
| ఓం విశాలవక్షసే నమః | వక్షస్థలం పూజయామి |
| ఓం గానవిచక్షణ్యైనమః | కంఠం పూజయామి |
| ఓం స్కంధపూజ్యైనమః | స్కంధౌ పూజయామి |
| ఓం ఘనబాహవే నమః | బాహూ పూజయామి |
| ఓం పుస్తకధారిణ్యై నమః | హస్తౌ పూజయామి |
| ఓం శ్రోత్రియబంధవే నమః | శ్రోత్రంపూజయామి |
| ఓం వేదస్వరూప్యై నమః | వక్త్రం పూజయామి |
| ఓం సునాసాయై నమః | నాసికాం పూజయామి |
| ఓం బింబసమానోష్ఠ్యై నమః | ఓష్ఠౌ పూజయామి |
| ఓం కమలలోచనాయైనమః | నేత్రం పూజయామి |
| ఓం తిలకధారిణ్యైనమః | ఫాలం పూజయామి |
| ఓం చంద్రమూర్తయే నమః | చక్షుసే పూజయామి |
| ఓం సర్వప్రదాయై నమః | ముఖం పూజయామి |
| ఓం శ్రీసరస్వత్యైనమః | శిరః పూజయామి |
| ఓం బ్రహ్మరూపిణ్యై నమః | సర్వాణ్యంగాని పూజయామి |

# అథాష్టోత్తర శతనామపూజా

ఓం సరస్వత్యైనమః
ఓం మహామాయాయైనమః
ఓం వరప్రదాయైనమః
ఓం శ్రీప్రదాయైనమః
ఓం పద్మనిలయాయైనమః
ఓం పద్మాక్ష్యైనమః
ఓం పద్మవక్త్రాయైనమః
ఓం శివానుజాయైనమః
ఓం పుస్తకహస్తాయైనమః
ఓం జ్ఞానముద్రాయైనమః
ఓం కామరూపిణ్యైనమః
ఓం మహావిద్యాయైనమః
ఓం మహాపాతక నాశిన్యైనమః
ఓం మహాశ్రయాయైనమః
ఓం మాలిన్యైనమః
ఓం మహాభోగాయైనమః
ఓం మహాభుజాయైనమః
ఓం మహాభయాయైనమః
ఓం మహోత్సాహాయైనమః
ఓం రమాయైనమః
ఓం దివ్యాంగాయై నమః
ఓం సురవందితాయైనమః
ఓం మహాకాళ్యైనమః
ఓం మహాపాశాయైనమః
ఓం మహాకారాయైనమః
ఓం మహాంకుశాయైనమః
ఓం సీతాయైనమః
ఓం విమలాయైనమః
ఓం పరాయై నమః
ఓం విశ్వాయైనమః
ఓం విద్యున్మాలాయైనమః
ఓం వైష్ణవ్యైనమః
ఓం చంద్రికాయైనమః
ఓం చంద్రరేఖవిభూషితాయైనమః
ఓం సావిత్ర్యైనమః
ఓం సురసాయైనమః
ఓం దేవ్యైనమః
ఓందివ్యాలంకార భూషితాయైనమః
ఓం వాగ్దేవ్యైనమః
ఓం వసుధాయైనమః
ఓం తీవ్రాయైనమః
ఓం మహాభద్రాయైనమః
ఓం మహాబలాయైనమః
ఓం భోగదాయాయైనమః
ఓం భారత్యైనమః
ఓం భామాయైనమః
ఓం గోవిందాయైనమః
ఓం గోమత్యైనమః
ఓం జటిలాయైనమః
ఓం వింధ్యవాసాయైనమః
ఓం చండికాయైనమః
ఓం బ్రాహ్మ్యైనమః
ఓం బ్రహ్మజ్ఞానైకసాధనాయైనమః
ఓం సౌదామిన్యైనమః
ఓం సుధామూర్త్యైనమః
ఓం వివిధాయైనమః
ఓం పుస్తకధృతేనమః
ఓం సుభద్రాయైనమః
ఓం సురపూజితాయైనమః
ఓం సువాసిన్యైనమః
ఓం సునాసాయైనమః
ఓం పద్మలోచనాయైనమః
ఓం విద్యారూపాయైనమః
ఓం విశాలాక్ష్యైనమః
ఓం బ్రహ్మజాయాయైనమః
ఓం మహాబలాయైనమః
ఓం త్రయీమూర్త్యైయేనమః
ఓం త్రికాలజ్ఞానాయైనమః
ఓం త్రిగుణాయైనమః
ఓం శాస్త్రరూపిణ్యైనమః
ఓం శంభాసురప్రమథిన్యైనమః
ఓం శుభదాయైనమః
ఓం సర్వాత్మకాయైనమః
ఓం కరబీజనిహంత్ర్యైనమః
ఓం చాముండాయైనమః
ఓం అంబికాయైనమః
ఓం ముండకాయైనమః
ఓం ప్రహరణాయై నమః
ఓం ధూమ్రలోచనసమర్థనాయైనమః
ఓం సర్వదేవస్తుతాయైనమః
ఓం సౌమ్యాయైనమః
ఓం సురాసురనమస్కృత్యైనమః
ఓం కాళరాత్ర్యైనమః
ఓం వాగ్దేవ్యైనమః

| | | |
|---|---|---|
| ఓం మహాభాగ్యాయై నమః | ఓం విభూషితాయైనమః | ఓం రక్తమధ్యాయైనమః |
| ఓం కళాధరాయైనమః | ఓం కాంతాయైనమః | ఓం నీలజంఘాయైనమః |
| ఓం వరారోహాయైనమః | ఓం కామప్రదాయైనమః | ఓం నిరంజనాయైనమః |
| ఓం వారాహ్యైనమః | ఓం వంద్యాయైనమః | ఓం చతురాననసామ్రాజ్యాయైనమః |
| ఓం వారిజాసనాయైనమః | ఓం రూపసౌభాగ్యదాయిన్యైనమః | ఓం చతుర్వర్గఫలప్రదాయైనమః |
| ఓం చిత్రాంబరాయైనమః | ఓం శ్వేతాసనాయైనమః | ఓం హంసవాహనాయైనమః |
| ఓం చిత్రగంధాయైనమః | ఓం నీలాభుజాయైనమః | ఓం బ్రహ్మవిష్ణుశివాత్మికాయైనమః |
| ఓం చిత్రమాల్యాయైనమః | ఓం శ్వేతస్తవసుపూజితాయైనమః | ఓం శ్రీసరస్వత్యైనమః 108 |

అష్టోత్తర శతనామపూజాంసమర్పయామి

## ధూపం

దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం
ధూపంగృహాణ కల్యాణి భక్తిత్వం ప్రతిగృహ్యతాం॥
ఓం సరస్వత్యైమాత్రే నమః  ధూపమాఘ్రాపయామి

## దీపం

ఘృతాక్త వర్తి సంయుక్తం దీపితం దీపమంబికే
గృహాణ చిత్స్వరూపే త్వం కమలాసన వల్లభే॥
ఓం సరస్వత్యైమాత్రే నమః  దీపం దర్శయామి

## నైవేద్యం

అపూపాన్ వివిధాన్ స్వాదూన్ శాలిపిష్టోప పాచితాన్
మృదులాన్ గుడసమ్మిశ్రాన్ సజీరిక మరీచకాన్
కదళీ పనసామ్రాణాం పక్వానిసు ఫలాని చ
కందమూలం వ్యంజనాది సోపదంశం మనోహరం
అన్నం చతుర్విధోపేతం క్షీరాన్నం చ ఘృతం దధి
శీతోదకం చ సుస్వాదు కర్పూరైలాది వాసితం
భక్ష్య భోజ్య సమాయుక్తం నైవేద్యం ప్రతిగృహ్యతాం
ఓం సరస్వత్యైమాత్రే నమః  నైవేద్యం సమర్పయామి

## తాంబూలం

తాంబూలం చ సకర్పూరం పున్నాగదళైర్యుతం
గృహాణ దేవదేవేశితత్వరూప నమోస్తుతే॥
ఓం సరస్వత్యైమాత్రే నమః తాంబూలం సమర్పయామి

## నీరాజనం

నీరాజనం గృహాణత్వం జగదానందదాయిని
జగత్తుమిద మార్తాండ మండలే తే నమో నమః॥
ఓం సరస్వత్యైమాత్రే నమః నీరాజనం సమర్పయామి

## మంత్రపుష్పం

శారదేలోక మాతస్త్వమాశ్రితాభీష్టదాయినీ
పుష్పాంజలింగృహాణత్వం మయాభక్త్యా సమర్పితమ్
యాకుందేందు తుషారహారధవళాయాశుభ్రవస్త్రావృతా
యా వీణావరదండ మండితకరా యాశ్వేత పద్మాసనా
యా బ్రహ్మాచ్యుతశంకర ప్రభృతిభిర్దేవైస్సదాపూజితా
సామాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేషజాడ్యాపహా
ఓం సరస్వత్యైమాత్రే నమః మంత్రపుష్పం సమర్పయామి

## చతుర్ధశప్రదక్షిణ

పాహిపాహిజగద్వంద్యే నమస్తే భక్త వత్సలే
నమస్తుభ్యం నమస్తుభ్యం నమస్తుభ్యం నమోనమః
చతుర్దశ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి
పాశాంకుశ ధరావాణీ వీణాపుస్తకధారిణీ
మమవక్త్రే వసే న్నిత్యం దుగ్ధ కుందేందు నిర్మలా
చతుర్ధశసు విద్యాసురమతే యా సరస్వతీ
చతుర్ధశేషులోకేషు సామే వాచి వసేత్సదా

## ప్రార్ధన

లడ్డుకాన్ ఘృత సంయుక్తాన్ చతుర్దశమనోహరాన్
సదక్షిణం చ తాంబూల ముత్తమాయద్విజాతయే

సరస్వతి నమస్తుభ్యం వరదే భక్తవత్సలే
ఉపాయనం ప్రదాస్యామి విద్యావృద్ధిం కురుష్వమే
భారతీ ప్రతిగృహ్ణాతు భారతీయం దదాతి చ
భారతీ తారకోభాభ్యాం భారత్యైతే నమోనమః
ఇతి పూజా విధానం సమాప్తం

## సరస్వతి వ్రత కథ

శౌనకాదులను చూచి సూతమహాముని - మహర్షులారా! మీ కొక మహత్తరమైన వ్రతం చెప్పచున్నాను వినుడు. ఆశ్వయుజ మాసంలో శుక్ల పక్ష పాడ్యమి మొదలుకొని తొమ్మిది రోజులలో దుర్గా, లక్ష్మీ, సరస్వతులను పూజింపవలయును అలా చేయలేనివారు. మూలా నక్షత్రము ప్రారంభము నుండి పూజించ వచ్చును. ఈ విధముగా పూజచేయలేని వారు నవమి రోజున భక్తి శ్రద్ధలతో పూజింపవచ్చును. ఈ వ్రతము చేసేవారు అష్టైశ్వర్యములు కలిగి సద్గతిని పొందగలరు.

సూతులవారు చెప్పిన విషయములను ఋషులు గ్రహించి మహానుభావా! ఈ వ్రతము ఎవ్వరు ఆచరించి, సుఖము పొందారో, వివరముగా చెప్పమనిరి. అంతట సూతులవారు మునులారా! కృతయుగంలో సుకేతుడను మహారాజు ఉండేవాడు. అతనికి చక్కటి రూపవతి, గుణసంపన్ను రాలు, గాంధర్వశక్తివంతురాలగు సువేదియను భార్యగలదు. అట్టి వనితామణితో కూడా ధర్మము తప్పక రాజ్యపాలనకు లోటురానీయ కుండా, ప్రజాహృదయాలలో మంచి పాలకుడుగా కీర్తింపబడ్డాడు.

కాలచక్రములో ఆ రాజుకు అతని బంధువులకు విరోధము సంభవించి అది క్రమముగా యుద్ధముకు దారి తీసెను. ఆ యుద్ధములో శత్రువుల దాడికి తట్టుకోలేక సుకేతుడు, అతని భార్య సువేదినియు పారిపోయారు. వారిరువురు చాల దూరములో ఒక అరణ్యప్రాంతముకు చేరారు. ఆకలితో బాధపడ్డారు. రాజశ్రేష్ఠుడికి వ్యాధి సంభవించి నడిచే శక్తికూడ లేదు. ఇట్టి విపత్కర పరిస్థితులలో అంగీరసమహర్షి వచ్చి వాని పరిస్థితిని తెలుసుకొని అమ్మా! నాతో రండి! ఇక్కడకు దగ్గరలో పంచవటి తటాకమునందు దుర్గాక్షేత్రము ఉంది. అచ్చట దుర్గాదేవి ఉంది. లోకమాత అయిన ఆ దుర్గాదేవిని సేవించినచో ఎట్టి దుర్గమములయినను సునాయాసముగా తొలగిపోవు నని ఆర్యోక్తి. నీవు ఆ విధముగా పూజించినచో నీ భర్త ఆరోగ్యవంతుడై, సకలసామ్రాజ్య ప్రాప్తి కలిగి పుత్రపౌత్రాభివృద్ధితో నీ మనోవాంఛ నెరవేరగలదని చెప్పాడు. సువేదిని

తన భర్తను మోసుకొని అంగీరస మహామునితో వచ్చింది.

ఆ మహర్షి సువేదిని భర్తను స్నానముచేయించి, దుర్గా, సరస్వతి దేవతలను షోడశోపచారములతో పూజచేయించాడు. పాడ్యమి మొదలుకొని తొమ్మిదిరోజులు సువేదిని భక్తి శ్రద్ధలతో పూజ చేసింది. పదవరోజున వేకువజామునే స్నానము చేసి పాయసాన్నముతో దుర్గాదేవికి పూజచేసి, దంపతులిద్దరూ అంగీరస మహర్షికి పూజచేసి, వారి అనుగ్రహంచే దశదానంబులతో వ్రతమును పరిసమాప్తిగావించి ముని ఆశ్రమముకు వెళ్ళారు.

చేసిన వ్రతపుణ్యఫలము వృధాకాదన్నట్లుగా కొద్ది రోజులలో సువేదినికి సంతానప్రాప్తి కలిగింది. పదవమాసంలో తేజోవంతుడైన పుత్రుడు కలిగాడు. అంగీరసుడు జాతక కర్మాది సంస్కారములొనర్చి వానికి సూర్యప్రతాపుడను పేరు పెట్టాడు. బాలుడు దినదినప్రవర్థమానుడై, సకల విద్యాపారంగతుడయ్యాడు, ఇట్టి విశేష విజ్ఞాన సంపదలుగల సూర్యప్రతాపుడు అంగీరసుని ఆజ్ఞచే శత్రువులపై దండయాత్ర చేసాడు. శత్రువులు సూర్యప్రతాపుని ధాటికి తట్టుకోలేక పలాయనం చిత్తగించారు. సూర్యప్రతాపుడు తన తల్లిదండ్రులను రాజ్యమును తీసుకొని రాజ్యపాలన గావించాడు. సువేదినియు ప్రతిసంవత్సరము దుర్గా సరస్వతుల పూజించుచు ఇహలోకంలో పుత్రపౌత్రాది సంపదలతో సుఖముగా ఉండి, అనంతరం స్వర్గమును పొందింది.

కావున ఈ వ్రతం బ్రాహ్మణ క్షత్రియ, వైశ్య, శూద్రులు చేయతగును ఈ కథను విన్నవారు పఠించువారు సకల పాపవిముక్తులై , యిహపర సుఖములు పొందగలరు.

సరస్వతి వ్రతకథ సంపూర్ణం

## అఖరున అందరూ చెప్పవలసిన స్తుతి

యా కుందేందు తుషార హార ధవళా యా శుభ్ర వస్త్రాన్వితా
యా వీణా వరదండ మండిత కరా యాశ్వేత పద్మాసనా
యాబ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభిః దేవై స్సదా వందితా
సామాంపాతు సరస్వతీ భగవతీం నిశ్శేష జాడ్యాపః ||

తల్లీ నిన్నుదలంచి పుస్తకము చేతన్ బూనితిన్ నీవునా
యుల్లంబందున నిల్చి జృంభణముగా సుకుల్ సుశబ్దంబు శో
భిల్లన్ బల్కుము నాదువాక్కునను సంప్రీతిన్ జగన్మోహినీ
పుల్లాబ్జాక్షి సరస్వతీ భగవతీ పూర్ణేందు బింబాననా||